గౌరవ సంపాదకులు:
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు:
ఆచార్య బట్టు గంగారావు
కుల సచివులు

సంపాదకులు:
డా. తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

# నన్నయ వాణి

తొలి తెలుగు విశ్వవిద్యాలయ వార పత్రిక

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
9701293231

సంపుటి : 1 | సంచిక : 1 | 2-10-2020 | పుటలు: 4




నన్నయ సెట్ పరీక్షల టైమ్ టైబుల్‌ను విడుదల చేసిన వీసీ

# 16 నుండి నన్నయ సెట్ పరీక్షలు

**ఉభయగోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, విశాఖలో పరీక్ష కేంద్రాలు**

**కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**పరీక్ష టైంటేబుల్‌ను విడుదల చేసిన వీసీ జగన్నాథరావు**

**మీడియా సెల్, 01.10.20:** ఈ నెల 16వ తేదీ నుండి 19వ తేది వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కొరకు "నన్నయ సెట్-2020" పరీక్షలను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం నన్నయ సెట్ 2020 పరీక్షలకు సంబంధించిన టైం టేబుల్‌ను వీసీ విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నన్నయ సెట్ 2020 పరీక్షలను ఈ నెల 16వ తేది నుండి 19వ తేది వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. నన్నయ సెట్ కొరకు 6810 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించామని చెప్పారు. పరీక్ష కేంద్రాలను పెంచామని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, విశాఖపట్నంతో కలిపి 10 నన్నయ సెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ, ఎస్.కె.వి.టి కాలేజ్ రాజమహేంద్రవరం, ఎస్.కె.బి.ఆర్ కాలేజ్ అమలాపురం, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ రంపచోడవరం, పశ్చిమగోదావరి జిల్లాలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్ తాడేపల్లిగూడెం, శ్రీ సి.ఆర్.రెడ్డి పీజీ కాలేజ్ ఏలూరు, కె.జీ.ఆర్.ఎల్ పీజీ కాలేజ్ భీమవరం, శ్రీరామచంద్రా డిగ్రీ కాలేజ్ జంగారెడ్డిగూడెం, విశాఖపట్నంలోని గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్, విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్ AMP, సి.వి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే కోవిడ్ నిబంధనలను అనుసరించి భౌతికదూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించాలని నాలుగు రోజు పాటు ఉదయం 9.30 నుండి 11.00 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 4.00 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. 16వ తేదీన ఉదయం లైఫ్ సైన్సెస్(101), మధ్యాహ్నం మ్యాథ్మెటిక్స్(103), జియాలజీ(105), 17వ తేదిన ఉదయం ఫిజికల్ సైన్సెస్(102), మధ్యాహ్నం కంప్యూటర్ సైన్సెస్(106), 18వ తేదిన ఉదయం కెమికల్ సైన్సెస్(104), మధ్యాహ్నం హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(201),

వార్త 2లో

## మంచి మాట

*అహింసా పరమోధర్మ:*
*తథాహింసా పరం తప:*
*అహింసా పరమం జ్ఞానం*
*అహింసా పరమార్జవం!!*

అహింసయే పరమోత్తమమైన ధర్మం. అదే గొప్ప తపస్సు. అంహిసయే జ్ఞానం, ఋజుత్వం. (మనిషి తన జీవితంలో ఏదో ఒక ఉత్తమ గుణాన్నే ప్రధానంగా చేసుకొని, దానిని ఉపాసిస్తే ఇతరమైన ఉత్తమ గుణాలన్ని తప్పక పట్టుపడునని భావం)

# శుభాకాంక్షలు

## తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



ఉభయగోదావరి జిల్లాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నాటి మంత్రివర్యులు శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు, స్థానిక నాయకులు మరియు గోదావరి విశ్వ విద్యాలయ సాధన సమితి సభ్యులు కృషి ఫలితంగా 2006 సంవత్సరంల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని విద్యాదాత, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతుంది. "వార్తయందు జగము వర్ధిల్లుచున్నది"-అన్నారు నన్నయ గారు. విశ్వవిద్యాలయ సమాచారాన్ని నిరంతరం సమాజానికి అందించే ప్రయత్నంలో భాగంగానే ప్రతివారమూ ఒక సంచిక వెలువడితే బాగుంటుందని అనిపించింది. దానికి రూపమే ఈ నన్నయవాణి. నిరంతర సమాచార స్రవంతిగా ఇది వెలుగొందుతుందని, తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రికగా చరిత్రలో నిలిచిపోతుందని నేను భావిస్తూ శుభాకాంక్షలను అందిస్తున్నాను.

## ప్రగతివైపు దినదినాభివృద్ధి

గోదావరి జిల్లాల విశ్వవిద్యాలయంగా ప్రగతివైపు దినాదినాభివృద్ధి చెందుతున్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంచే ప్రారంభించబడుతున్న నన్నయవాణి వారపత్రిక సమాచార వేదికగా వెలుగొందాలని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు, అధికారయంత్రాగానికి ఇవే శుభాకాంక్షలు.

**పాలక మండలి సభ్యులు**

**సతీష్‌చంద్ర,** స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, ఐఎఎస్ హయర్ ఎడ్యుకేషన్ అండ్ డిపార్టుమెంట్ ఆంధ్రప్రదేశ్,
**ఎంఎం.నాయక్,** స్పెషల్ కమిషనర్, కాలేజీయట్, ఎడ్యుకేషన్, గవర్నమెంట్, ఆంధ్రప్రదేశ్
**ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి,** ఐఎఎస్, చైర్మన్ ఎపిఎస్‌సి హెచ్ఇ,
**డి.సురేంద్ర,** జాయింట్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ టు గవర్నమెంట్ ఫైనాన్స్ డిపార్టుమెంట్, ఎపి
**ప్రొఫెసర్ టి.అశోక్,** డిపార్టుమెంట్ ఆఫ్ ఇంగ్లీషు, ఎకె.న్యూ ఎంఎస్ఎన్ క్యాంపస్, కాకినాడ
**ప్రొఫెసర్ కె.శ్రీరమేష్,** ప్రిన్సిపల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, అదికవి నన్నయ్య యూనివర్సిటీ
**డా. బి.జగన్మోహన్‌రెడ్డి,** డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ
**డా. సునీత జె,** ప్రొఫెసర్, అండ్ హెచ్ఒడి, బోటనీ, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, రాజమండ్రి
**డా. సిహెచ్. నాగమణి,** ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ (ఉమెన్), పాలకొల్లు
**డాక్టర్ సౌమ్య ఇందుపల్లి,** జిడిఎం, ఓఎన్‌జిసి, రాజమండ్రి
**డాక్టర్ గన్ని సాధిక,** డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిఎస్ఎల్ హాస్పటల్ అండ్ మెడికల్ కాలేజీ
**ప్రొఫెసర్ తిమ్మారెడ్డి,** డిపార్టుమెంట్ ఆఫ్ యాంథోపాలజీ, ఆంధ్రయూనివర్సిటీ, విశాఖపట్నం
**డాక్టర్ టి.డి.భూషణ్‌కుమార్,** సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, బెస్ట్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ తాడేపల్లిగూడెం

## వర్సిటీ అభివృద్ధికి చిహ్నం

### రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు




మీడియా అనేది మన జీవితంలో ఒక భాగమైన కాలం. తెల్లవారితే ఎంతో సమాచారం మనకు తెలియాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు ఉపయోగపడే సమాచారం అందించడం కోసం వివిధ విభాగాలలో ఏ విధమైన విద్యా ప్రగతి జరుగుతుందో తెలుసుకోవడానికి ఇటువంటి సంచిక దోహదం చేస్తుంది. సమాచారమే కాకుండా చక్కని విషయాలతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి చిహ్నంగా ప్రచురింపబడాలని శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను.

మిగిలినవి.. 2లో..

## సంపాదకీయం

### అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా...

# ఓమహాత్మా...! ఓ మహర్షి



జాతిపిత మన బాపూజీ.
జన హృదయాల్లో నివసించే దైవమే మహాత్ముడంటే!

కనుక సదా జనహృదయ వాసిగా "మహాత్మా!' అన్నారు విశ్వకవి టాగూర్. అసంఖ్యాక భారతీయుల దారిద్ర్య జీవన సంకేతంగా కొల్లాయి కట్టారు గాంధీజీ. Naked fakir of India" అన్నారు చర్చిల్ కనుక మహర్షీ ! అని సంభావింపవచ్చు. ఇటువంటి అద్భుతమైన వ్యక్తి రక్తమాంసాలతో ఈ నేలపై నడయాడారంటే భావితరాలు విస్తుపోయారు ' అని ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులలైన ఐన్ స్టీన్ ఆశ్చర్యం ప్రకటించారు. ప్రస్తుతం మనకి గాంధేయ భాగం కన్నా గాంధేయ వివేకం అవసరం అన్నారు. సాల్మన్ రష్దీ "మానవాంతరాత్మకి దేహరూప సంకేతం ! గాంధీజీ అని ప్రస్తావించారు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్. గాంధీజీ భారత దేశానికి తద్వారా ప్రపంచానికి ప్రసాదించిన అమూల్యమైన వరాలు సత్యాగ్రహం, అహింస అవి ఎప్పటికి శాశ్వతంగా నిలిచే ఉంటాయి. భారతదేశ స్వాతంత్ర్య సమరంలో గాంధీజప్రవేశం ఒక కాంతిరేఖ. దేశ స్వాత్వంత్ర్యోద్యమమే కాక హరిజనోద్ధరణ, వ్యసన నిర్మూలనం, స్త్రీ జనోద్ధరణ , జాతీయ విద్యా ప్రచారం, స్వదేశీ వస్తువుల మీద అభిమానం, రైతుజన సేవ వంటి సమస్యలను ఉద్యమాలు నడిపారు. ప్రజలు అనుసరించారు. ఆయన వాక్కు మంత్రమై నిలిచింది. ఒక క్రీస్తు రుధిర బిందువు, ఒక బుద్ధుని అభయముద్ర, ఒక ఋషి పీఠం, ఒక శాంతి మంత్రపాఠం, సకలమ్మును కలసి గాంధి జన్మమునెత్తెన్' అన్నారు శ్రీగరికిపాటి. మహాత్ముని స్వీయ తత్త్వానికి మహోన్నతమైన ప్రతీకలవి. గాంధీజీ జీవితం సమాజానికి అనంతమైన స్ఫూర్తిని, ప్రేరణను ఇచ్చింది. ఏడు పాపాల్ని మనకు తెలియజేసి వాటికి దూరంగా ఉండుమన్నారు. అవి.. 1.నీతిలేని వ్యాపారం, 2. మనసులేని ఆనందం, 3. సిద్ధాంతం లేని రాజకీయం, 4. మానవత్వం లేని శాస్త్ర విజ్ఞానం, 5. పని చేయకుండా ధనసంపాదన, 6. త్యాగం లేని పూజలు, 7. శీలనిర్మితి లేని చదువు. కాపీ కొట్టమని గురువు చెప్పినా ధర్మం తప్పలేరు, తప్పుచేయలేదు. Might is right అనే ప్రాచీనోక్తిని ఆయన తిరగరాశారు. Rigth is might' అని, సరళమైన జీవనశైలి, ఉన్నతమైన ఆలోచనా విధానం ప్రతివ్యక్తికీ అలంకారం కావాలన్నారు. ఏదేశవాసికైనా ఏ కాలంలోనైనా మనిషికి మూడుకోతులే ఆదర్శంగా నిలవాలన్నది ఆయన ఆకాంక్ష ! సత్యం, అహింసలు పర్వతాలంత ప్రాచీనమైనవని చాటి చెప్పి నిరూపించిన జీవితం గాంధీజిది. బుద్ధుని అనంతరం సంపూర్ణ మానవ సమాజానికి గొప్ప సందేశమిచ్చిన మహా పురుషుడు గాంధీ ఒక్కరే ! అన్నారు రాహుల్ సాంకృత్యాయన్.

ఓ మహాత్మా ! ఓ మహర్షీ !
ఓ క్షమా పీయూషవర్షీ !
ఓ తపస్వీ ! ఓ యశస్వీ !
ఓ అహింసాశయ మనస్వీ !

-అని కీర్తించారు శ్రీశ్రీ. పండిట్ నెహ్రూజీ అన్నట్లుగా "ఎన్నేళ్ళు గడిచినా ఆయన అమర జ్యోతి ప్రపంచాన్ని వెలిగిస్తూనే ఉంటుంది."

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లు, అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, ఉభయ గోదావరి జిల్లాల్లోని విద్యావేత్తలు, మేధావులు విలువైన సమచారాలను నన్నయవాణి వారపత్రికకు అందించగలరు. హేతుబద్ధమైన సమాచారాన్ని ప్రచురించేందుకు ప్రయత్నిస్తాం. సమాచారాన్ని డిటిపి రూపంలో పంపించి సహకరించగలరు.

ఈ.మెయిల్ : nannayavani@aknu.edu.in

# పీజీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన వీసీ జగన్నాథరావు



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

నన్నయ మీడియా సెల్, 01.28.20: ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ సైన్స్ విద్యార్థులకు ఫైనల్ ఇయర్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని సైన్స్ కళాశాల భవనంలో పరీక్షా కేంద్రాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, కోవిడ్ నిబంధనల అమలు తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. దీనికి సంబంధించి వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని 21 పరీక్షా కేంద్రాలలో సైన్స్ ఫైనల్ ఇ య ర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని సుమారు 2000 మంది విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 97 శాతం విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. కోవిడ్ నేపధ్యంలో విద్యార్థులను భౌతిక దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో ఆర్ట్స్ అండ్ సైన్స్ విద్యార్థులకు వేరువేరు గా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సైన్స్ విద్యార్థులకు సెప్టెంబర్ 28వ తేది నుండి అక్టోబర్ 5వ తేది వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. కోవిడ్ కట్టడికి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ రూమ్ కి 12 మంది చొప్పున బెంచ్ కి ఒక్కరు చొప్పున పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. తరువాత పరీక్షా కేంద్రాలలో నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్ద గుంపులుగా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద దర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మాస్క్ ఉన్న వారినే పరీక్ష గదిలోని అనుమతించాలని చెప్పారు. పరీక్ష గదిలోనికి వచ్చినప్పుడు పరీక్ష అనంతరం వెళ్ళినప్పుడు ప్రతీ విద్యార్థి చేతులను సేనిటేజర్లుతో శుభ్రం చేసుకోనే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కె.రమనేశ్వరి, డా.బి.జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ADIKAVI NANNAYA UNIVERSITY :: RAJAMAHENDRAVARAM
DIRECTORATE OF ADMISSIONS
NANNAYACET - 2020 - TIME TABLE

| Date | 9.30 AM- 11.00AM | 2.30 PM- 4.00 PM |
|---|---|---|
| 16-10-2020 (Friday) | 101 - Life Sciences | 103 - Mathematical Sciences<br>105 - Geology |
| 17-10-2020 (Saturday) | 102 - Physical Sciences | 106 - Computer Science |
| 18-10-2020 (Sunday) | 104 - Chemical Sciences | 201 - Humanities & Social Sciences |
| 19-10-2020 (Monday) | 202 - English<br>205 - M.P.Ed | 204 - Hindi<br>203 - Telugu |

## 16 నుండి నన్నయ సెట్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

19వ తేదిన ఉదయం ఇంగ్లీషు(202), ఎం.పి.ఈడీ(205), మధ్యాహ్నం హిందీ(204), తెలుగు(203) పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 7వ తేది నుండి హాల్ టికెట్లును డౌన్ లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. కోవిడ్ నింబందనలు తప్పని సరిగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే విద్యార్థులు కూడా వ్యక్తిగత జాగ్రత్తలు పాటిస్తూ పరీక్షలకు హాజరు కావాలని చెప్పారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబి సైట్ www.aknu.edu.in ను లేదా 7093008477 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు.

## శుభాకాంక్షలు

### విద్యాపరమైన సమాచారానికి వేదిక

విశ్వవిద్యాలయ క్యాంపస్‌లు, కళాశాలలు, విభాగాలు, అధ్యాపకులు, విద్యార్థులకు సంబంధించి అన్ని రకాల సమాచారాలతో వాణి ప్రవాహంగా "నన్నయ వాణి" వెలువడాలని ఆకాంక్షిస్తున్నాం. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని విద్యాపరమైన సమాచారానికి "నన్నయ వాణి" వేదిక అవుతుందని భావిస్తున్నాం.

ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ (ప్రత్యేకాధికారి, కాకినాడ క్యాంపస్)
డా.కె.రమణేశ్వరి (ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)
డా.వి.పెర్సిస్ (ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్)
డా.కె.సుబ్బారావు (ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్)
ఆచార్య వై.శ్రీనివాసరావు (డీన్, అకడమిక్ ఎఫైర్స్)
ఆచార్య ఎ.మట్టారెడ్డి (డీన్, ఎగ్జామ్నెషన్స్)
డా.ఎం.కమలకుమారి (డీన్, సీడీసీ)
డా.డి.జ్యోతిర్మయి (డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్)
డా.ఎన్.ఉదయభాస్కర్ (డీన్, స్టూడెంట్ ఎఫైర్స్)
డా.బి.కెజియారాణి (ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్)
డా.పి.విజయనిర్మల (యూజీసీ కోఆర్డినేటర్)
డా.కె.స్వామి (డైరెక్టర్ ఆఫ్ ఐ.క్యూ.ఎ.సి సెల్)
డా.కె.నూకరత్నం (యూనివర్సిటీ ఇంజనీర్)
ఆచార్య పి.సురేష్ వర్మ (కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్)
ఆచార్య ఎస్.టేకి (కామర్స్ అండ్ మేనేజ్మెంట్)
డా.పి.ఉమామహేశ్వరి (కామర్స్ అండ్ మేనేజ్మెంట్)
డా.ఎన్.సజనారాజ్ (ఇంగ్లీషు విభాగం)
డా.కె.దీప్తి (కెమిస్ట్రీ విభాగం)
డా.డి.కళ్యాణి (జూవాలజీ)
డా.పి.వేంకటేశ్వరరావు (కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్)
డా.డి.లత (కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్)
ఎస్.లింగారెడ్డి (కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్)
ఎన్.సత్యనారాయణ(ఫైనాన్స్ ఆఫిసర్)
నందెపు నాగేంద్ర (లీగల్ ఆఫీసర్)
జి.చంద్రకళ (అసిస్టెంట్ రిజిస్ట్రార్)
బి.విజయకుమారి (అసిస్టెంట్ రిజిస్ట్రార్)
కె.మనోహర్ (సూపరింటెండెంట్)
వి.ఎ.ఎం.జ్యోతి (సిస్టమ్ మేనేజర్ కం ప్రోగ్రామర్)
గౌతమ్ (సీనియర్ అసిస్టెంట్)






# క్లిక్‌తో అందాలు...


నవీన అంటే కొత్తదనం. విశ్వవిద్యాలయంలోని చిన్నచిన్న పువ్వులను తనదైన కొత్త ఆలోచనలతో నవీన తన సెల్ ఫోన్లో చిత్రీకరించిన అందమైన ఫొటోలివీ... **నవీన ముల్లంగి, ఎంఎ ఇంగ్లీషు, ఫైనల్ ఇయర్**











# నన్నయ సూక్తి నిధి

***శ్రీవాణీగిరాజశ్చిరాయ దధతో వక్షోముఖాఙ్గేషు యే***

***లోకానాం స్థితి మావహన్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్,***

***తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషా స్సంపూజితా వ స్సురై***

***ర్భూయాసుః పురుషోత్తమాంబుజభవ శ్రీకంధరాః శ్రేయసే. (1-1-1)***

*ఏ విష్ణు బ్రహ్మ శంకరులు చిరకాలం నుంచి క్రమంగా వక్షస్థలంనందు, ముఖంనందు, శరీరంనందు లక్ష్మీసరస్వతీ పార్వతులను ధరిస్తున్న వారై స్త్రీ పురుషుల సంయోగం వలన పుట్టిన లోకాల సుస్థిరత్వాన్ని అవిచ్ఛిన్నంగా కలిగిస్తున్నారో, మూడు వేదాలరూపం కలవారైన, దేవతలచేత పూజింపబడుచున్నవారైన ఆ విష్ణు బ్రహ్మశంకరులనబడే త్రిమూర్తులు మీకు శ్రేయస్సును కలిగించేవారౌతారని తాత్పర్యం.*

*భార్యలను చిరకాలం నుంచి ప్రేమిస్తున్న ధర్మమూర్తులైన త్రిమూర్తులు వేదత్రయంలో చెప్పబడిన గృహస్థధర్మానికి ప్రతీకలు. మహాభారతంలో వేదసమ్మతమైన గృహస్థధర్మం ప్రధాన అంశమనే విషయాన్ని ఈ శ్లోకం ధ్వని పూర్వకంగా తెలియజేస్తుంది.*

*(నన్నయ గారి మొదటి మంగళ శ్లోకం)*

# వ్యవసాయ కూలీ నుంచి విద్యావంతుడుగా...



**స్ఫూర్తి**

పదవ తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన నేను తండ్రి మరణంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా సుమారు పది సంవత్సరాలు చదువుకి దూరమయ్యాను . పదేళ్లలో వ్యవసాయ కూలీగా , సెక్యూరిటీ గార్డుగా , సిల్స్ మెన్ గా పని చేశాను . మిత్రుల ప్రోత్సాహంతో దూర విద్యలో డిగ్రీ పూర్తి చేశాను . డిగ్రీ పూర్తయ్యాక జీవితంలో ఏదో సాధించాలనే తపన ప్రారంభమైంది . అప్పటివరకూ నేను చేస్తున్న పనులు నాకు ఆనందాన్ని , ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకునే అవకాశాన్ని ఇవ్వలేదుకానీ అనుభవాన్ని మాత్రం మిగిల్చాయి . అనేక వర్గాలకు చెందిన వ్యక్తులను ప్రత్యక్షంగా చూసిన కారణంగా జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలుసుకోగలిగాను . ఉన్నత విద్యను అభ్యసించాలని సంకల్పంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో ఎమ్.ఏ తెలుగు విభాగంలో విద్యార్థిగా చేరాను . నిష్ణాతులైన ఆచార్యులు చెప్పిన మాటలు పాఠాలు నన్ను ఎంతగానే ఆకర్షించడంతో పాటు ఉన్నత స్థాయిని చేరడానికి దోహదం చేశాయి . ప్రతినిత్యం నూతన అంశాల బోధన తో పాటు విద్యార్థుల ఉన్నత లక్ష్యంగా బోధన చేయడం ద్వారా నాతో పాటు నాలాంటి అనేక మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరటానికి దోహదం ఔతుంది . విజయానికి దగ్గర మార్గం ఉండదని అది పరిశ్రమ చేయడం ద్వారానే సాధ్యపడుతుందని స్నాతకోత్తర విద్యార్థిగా చేరిన తొలినాళ్లలోనే మా గురువులు చెప్పిన మాట విద్యార్థిగా వున్న నన్ను అనునిత్యం ఆలోచింప చేసేదిగా అత్యంత ఆచరణీయ అంశమై ఎం ఏ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కు , రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీ పరీకలైన ఏపీ సిటీ మరియు యూజీసీ నెట్ , బి ఆర్ ఏ పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడయ్యేటట్టు చేసింది . విశ్వవిద్యాలయంలో నేను విద్యార్థిగా చేరి నాటినుండి నేటి వరకూ అనునిత్యం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ అనేక విషయాలను తెలియపరుస్తూ , ఓపిగ్గా నా సందేహాలను నివృత్తి చేస్తూ కొత్త కొత్త పుస్తకాలగూర్చి పరిచయం చేస్తూ జీవితానికీ , ఉద్యోగ సాధనకు కావలసిన అనేక విషయాలను మా గురువులు తెలియజేయడం నా ఉన్నతికి దోహదం చేశాయి. అంతేకాకుండా సాహిత్యానికి, పోటీ పరీక్షలకు సంబందించిన అనేక వేల పుస్తకాలు కలిగి ఉన్న విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ మరియు లైబ్రరీ ఉద్యోగ బందం నా ఉన్నతికి ఎంతగానో సహాయపడిం విజయానికి కారణాలు అనేకం . విద్యార్థిగా తన బాధ్యత మరవకుండా ప్రతినిత్యం నేర్చుకోవాలనే తపన కలిగి ఉండటం ఎంతో అవసరం . అయితే నేర్చుకునే మార్గాన్ని దిశానిరీశం చేసి ఉన్నత గురువులు ఉన్నప్పుడు విద్యార్థి విజయం పొందడం సులభమవుతుంది . దాలాకాలం విద్యకు దూరం అయిన నేను అనతికాలంలోనే అధ్యాపక వృత్తి చేపట్టి స్థాయిని చేరనంటే అందుకు ప్రధాన కారణం నన్ను ప్రోత్సహిస్తూ నడిపించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ లో గల మా గురువులు . రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలతో పాటు ఏపీపీఎస్సీ వంటి ప్రతిష్టాత్మక పోటీపరీల్లో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థిగా నా పరిశ్రమతో పాటు విశ్వవిద్యాలయం లైబ్రరీ పుస్తకాలు మరియు పుస్తకాలలోని విషయాలతో పాటు జీవితంలో ఉన్నత ప్రమాణాలను సాధించడానికి అనునిత్యం శ్రమిస్తున్న మా గురువులే ప్రధాన కారణం .

**పూర్వవిద్యార్థి డా.ఢిల్లీశ్వరరావు సనపల**
**తెలుగు అధ్యాపకులు , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,**
**సీతంపేట , శ్రీకాకుళం జిల్లా ,**

# ఆడపిల్ల..



పుట్ట నలుసుగా
బయటపడ్డ ఆడపిల్లగా
ద్వేషిస్తూ చూశారు భారంగా
పెరిగి పంజరంలో పరిణయం చేశారు
పరాయివారితో చేశారు వంటింటి కుందేలుని
కన్నాను నేటి తరం యువతిని
తీర్చిదిద్దేను రేపటి తరాన్ని
జీవితం సాగెను కన్నీటి ధారలతో
......................
పుట్ట నలుసుగా బయపటడ్డ ఆడపిల్లగా గౌరవిస్తూ
చూసెను సంతోషాల కానుకగా
పెరిగా ప్రేమను పంచె పొదరిల్లలో
స్వేచ్ఛను ఇచ్చెను చరిత్రలో నిలవడానికి
పరిణయం చేశారు.
మనస్సుతో జీవితాన్ని ఇచ్చే కన్నాను నేటితరం యువతిని
తీర్చిదిద్ది దేశం గౌరవం నిలిపేటట్టు
జీవితం సాగె ఆడపిల్ల అనే సంతోషంతో

వీటిలో ఆడపిల్ల జీవితం సమానమే. కాని జీవన విధానం వేరు. వాళ్లకి కావాల్సిన తోడు, ఆనందం అందిద్దాం మరో చిత్రను సృష్టిద్దాం.

**ఎస్. సువర్ణ, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, ఫైనల్ ఇయర్**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**




# విద్యార్థులకు శానిటైజర్లు పంపిణీ

నన్నయ మీడియా సెల్, 30.09.20: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాలుర బాలికల వసతి గృహాల్లో విద్యార్థులకు శానిటైజర్‌లు పంపిణీ చేశారు. ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి, బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ డాక్టర్ బి. జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాలకకు చేపట్టారు. ప్రస్తుతం పీజీ సైన్స్ విద్యార్థులకు ఫైనల్ ఇయర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు సంబంధించిన సూచనలను సలహాలను అందించి శానిటేజర్లు పంపిణీ చేయడం జరిగింది ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన విశ్వవిద్యాలయంలోని సిబ్బంది అందరికీ మాస్కులు శానిటేజర్లు పంపిణీ చేశామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ సేవలను ప్రోత్సహిస్తున్న విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మల్లిప్రియ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.




# వృత్తి విద్యలో పట్టు సాధించాలి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**నన్నయ మీడియా సెల్, 29.09.20:** వృత్తి విద్యలో విద్యార్థులు పట్టు సాధించాలని నూతన విద్యా విధానం ద్వారా అనేక అవకాశాలు విద్యార్థులకు ఉన్నాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం మరియు వృత్తి విద్య కోర్సులపై మంగళవారం విశ్వవిద్యాలయంలో వర్క్‌షాపును నిర్వహించారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్కషాపుకు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యాసాన్ని అందించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేది నుండి అక్టోబర్ 5వ తేది వరకు "జాతీయ విద్య మాసం"గా ప్రకటించి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వర్క్‌షాపును నిర్వహించడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్య కోర్సులలో ఉపాధ్యాలకు, అధ్యాపకులకు నూతన విద్యా విధానానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వత్తి విద్యా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని దానిలో నైపుణ్యాన్ని అలవర్చుకొని



అంకిత భావంతో పని చేయాలని తెలియజేసారు. నూతన విద్యా విధానంలో నైపుణ్యాభివద్ధికి అధిక ప్రాధన్యత ఉంటుందని తెలిపారు. నిత్య జీవితంలో అవసరమైన వాటిపై పూర్తి అవగాహన కల్పించేందుకు చక్కని కార్యక్రమాలు అందుబాటులోనికి వస్తాయని అన్నారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ ద్వార విశ్వవిద్యాలయం భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. బి.ఈడీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేసారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా.డబ్లయు. జి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ జాతీయ విద్య మాసంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరించారు. రిజిస్ట్రార్ బట్టు గంగారావు నిర్వహకులను అభినందించి ఇటువంటి అవగాహన సదస్సులు విద్యా ప్రమాణాలకు అద్దం పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, వర్క్ షాప్ కన్వీనర్ డా.ఎం.గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడే మనకు ఆదర్శం

**నన్నయ మీడియా సెల్, 02.10.20:** కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా విడిపోయిన భారతదేశాన్ని సమైక్యపరచి అహింసామార్గంలో దేశ స్వాతంత్రానికి పాటుపడిన మహాత్ముడే మనందరికి ఆదర్శం కావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గాంధీజీ 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనిర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించిన ఈ సమావేశానికి విశ్వవిద్యాలయం అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నిరాడంబరంగా కులలకు, మతాలకు అతీతంగా దేశమంతటిని సమైఖ్యపరచడంలో గాంధీజీ విజయం సాధించారని తెలిపారు. అహింస, సత్యాగ్రహం వంటి ఆయుదాలతో గాంధీజీ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుండి భవిష్కరించి దేశ స్వాతంత్రానికి పాటుపడ్డారని అన్నారు. ఎటువంటి పదవులను ఆశించకుండా నిస్వార్థంగా దేశం కోసం పని చేసిన మహానియున్ని అందరూ అదర్శంగా తీసుకోవాలని చెప్పారు. హింసకు వ్యతిరేకంగా అహింస మార్గంలో మన ఆలోచనలు ఉండాలని విశ్వవిద్యాలయంలో ఎటువంటి హింసకు తావులేకుండా శాంతి మార్గంలో విలువలతో విజ్ఞానాన్ని అందించాలని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేయకపోయిన మనం పని చేస్తున్న సంస్థ అభివద్ధి పాటుపడాలని సూచించారు. తరువాత ఈసీ మెంబర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్ మాట్లాడుతూ గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.కె.రమణేశ్వరి, డా.కె.సుబ్బారావు, డిఓఎ డైరెక్టర్ డా.డి.జ్యోతిర్మయి, లీగల్ ఆఫిసర్ నందెపు నాగేంద్రరావు, డీన్స్ డా.వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యువత అహింస మార్గంలో పయనించాలి

## వీసీ మొక్కా జగన్నాథరావు

**నన్నయ మీడియా సెల్, 02.10.20:** నేటి ఆధునిక ప్రపంచంలో హింస వెర్రితలలు వేస్తుందని అహింసామార్గంలో యువత పయనించి దేశాభివద్ధి సమాజాభివృద్ధికి పాటుపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో వెబినార్‌ను నిర్వహించారు. "రిలవెన్స్ ఆఫ్ గాంధీజం ఇన్ టూడేస్ యూత్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్‌కు ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియరాణి కన్వీనర్‌గా వ్యవహరించగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యాసాన్ని అందించారు. ఆధునిక మానవుని ఆలోచనలు హింసాత్మకంగా మారుతున్నాయని దేశంలో హింస అనేక కోణాలలో బయట పడుతుందని సమాజ క్షేమానికి మంచిదికాదని అన్నారు. అహింస మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు పుట్టిన నేలకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. టెర్రరిజం నుండి గృహహింస వరకు వివిధ కోణాలలో జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయాలని మానవుని ఆలోచనలు మారాలని అన్నారు. ఒత్తిడి లేని జీవన విధానాన్ని అలవరచుకుంటూ శాంతియుతమైన జీవితాన్ని గడపాలని చెప్పారు. గాంధీజీ నిరాడంబరంగా జీవిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గాంధీజీ ఆరోగ్య సూత్రాలు, శాంతి మార్గాలలో నేటి యువత నడవాలని దేశంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ ఆంధ్రయూనివర్సిటీ గాంధీయన్ స్టడీస్ సెంటర్ ఆచార్య ఎ.బి.ఎస్.వి.రంగారావు గాంధీజీ సిద్దాంతాలు నేటి యువతకు ఏవిధంగా ఉపయోగపడతాయనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేనేజ్మెంట్ స్కిల్స్‌తో కోవిడ్‌ను అదిగమించారు

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**నన్నయ మీడియా సెల్, 01.10.20:** మేనేజ్మెంట్ స్కిల్స్ తో వినూత్న వ్యాపార నిర్వహణ మార్గాలను అన్వేషిస్తూ కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులను చాలా మంది అదిగమించారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలోని డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ అండ్ ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ అఫ్ ఇండియా అండ్ వెల్యూ ఐడియాస్ ఇన్వెస్టమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబాయి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సును నిర్వహించారు. "వ్యాపార కార్యకలాపాల నిర్వహణలో నిర్వహణ నిపుణుల పాత్ర మరియు కోవిడ్ 19 సంక్షోభంలో ఆర్థిక వ్యవస్థ యొక్క పునరుద్దరణ" అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు కోఆర్డినేటర్లుగా ఆచార్య ఎస్.టేకి, ఐ.సి.ఎస్.ఐ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ ఎం.సురేష్ లు వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ప్రసంగించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ వినూత్న వ్యాపార నిర్వహణ మార్గాల ద్వారా కోవిడ్ పరిస్థితులను చాలా మంది అధికమించారని అన్నారు. వ్యాపార నిర్వహణ నైపుణ్యాలు ఇటువంటి సంక్షోణ పరిస్థితుల్లోనే బయటబడతాయని తెలిపారు. అలాగే వ్యాపార నిర్వహణ నిపుణులు ప్రధానంగా సంస్థ లక్ష్యాలను సాధించడం, సిబ్బంది సంక్షేమం, సంస్థలో మంచి వాతావరణాన్ని నెలకొల్పడం వంటి అంశాలను తప్పక పాటించాలని అన్నారు. తరువాత రిలయన్స్ ఇన్సిట్యూట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.సుధాకర్ మాట్లాడుతూ కోవిడ్ వంటి విపత్కర సమయంలో పన్నుల చెల్లింపు, ఆడిట్, పోల్యూషన్ వంటి చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ ఏ విధంగా ముందుకు సాగాలి అనే అంశాలను వివరించారు. వేల్యూ ఐడియాస్ ఇన్వెస్టమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ బన్సల్, రైల్ ఆపరేషన్స్ బ్లూ డార్ట్ ఎక్స్ ప్రెస్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ రాకేష్ సోనీ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో నిత్యవసర వస్తువులు, మందులు తదితర రవాణ మార్గాలను గురించి వివరించారు. కోవిడ్ నేపథ్యంలో మందులు దేశం నలుమూలల డోర్ డెలవరీ చేసేందుకు అవకాశాలు ఏర్పాడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ ఆచార్య కె.ఎస్.రమేష్, కో-కోఆర్డినేటర్లు డా.పి.ఉమామహేశ్వరీదేవి, డా.ఎన్.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.